**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.04.2018.**

# <u>ఇళ్ళలోకి ప్రవేశించి సెల్‌ఫోన్‌లు దొంగిలించే పాత నేరస్థుడు అరెస్ట్</u>

### *సుమారు 53 వేల విలువైన రెండు ఐఫోన్‌లు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేసధ్యంలో ది.22.04.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో రాత్రి సమయాల్లో తలుపులు తీసిన ఇళ్ళలోకి అలికిడి లేకుండా ప్రవేశించి అందుబాటులో ఉన్న సెల్‌ఫోన్‌లు మరియు నగదు దొంగిలించే పాత నేరస్థుడిగా వెల్లడైంది. ఈ నేపథ్యంలో నిందితుడిని అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి సుమారు రూ.53 వేల విలువైన రెండు ఐఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ పెజ్జోనిపేటకు చెందిన బలగం సంపత్‌కుమార్ అలియాస్ సంపత్ (22) పాత నేరస్థుడు. నిందితుడు గతంలో రాత్రి సమయాల్లో తలుపులు దగ్గరగా వేసి ఉన్న ఇళ్ళను గమనించి ఆ ఇళ్ళలోకి అలికిడి ప్రవేశించి ఇంట్లో అందుబాటులో ఉన్న సెల్‌ఫోన్‌లు మరియు నగదు దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో నిందితుడిపై విజయవాడలో పలు పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు కాగా ఆయా కేసుల్లో జైలుకు వెళ్ళడం జరిగింది. బెయిల్‌పై తిరిగి బయటకు వచ్చిన సంపత్‌కుమార్ తిరిగి తన నేరప్రవృత్తిని కొనసాగించాడు. ఈ క్రమంలో ది.7.11.2017న మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో తెల్లవారు జామున సుమారు 3 గంటల సమయంలో తలుపులు తీసి ఉన్న ఒక ఇంట్లోకి ప్రవేశించి, ఇంట్లో ఉన్న మూడు సెల్‌ఫోన్‌లు మరియు కొంత నగదు దొంగిలించడం జరిగింది.

జరిగిన దొంగతనానికి సంబంధించి మాచవరం పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఈ కేసును అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో సిసిఎస్ పోలీసులు ది.22.04.2018న విజయవాడ ఎన్‌టిఆర్ కాంప్లెక్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న సంపత్ కుమార్‌ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.53 వేల విలువైన రెండు ఐఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --